నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

బుధవారం 25 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 25, 2023
MAHABUBABAD
పేజీలు : 12
PAGES




మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మాట్లాడుతున్న ఎంపీ కవిత, చిత్రంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్

2

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- భారీగా జనసమీకరణ చేయాలి.. ఎంపీ, జిల్లా అధ్యక్షురాలు కవిత
- బీఆర్‌ఎస్ పార్టీదే ఘన విజయం.. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

ఈ నెల 27న మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత పిలుపునిచ్చారు. మంగళ వారం ఆమె పట్టణంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా జన సమీకరణ చేయాలన్నారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత బీఆర్‌ఎస్ నాయకులు, వలంటీర్లదేనన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం లబ్ధి పొందుతున్నదని, వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.

- మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 24



గూడూరులో దహనమవుతున్న రావణ ప్రతిమ

- అట్టహాసంగా సాగిన రామ్‌లీల
- పలుచోట్ల 'రావణాసుర' దహనం
- ఆకాశంలో తారాజువ్వల కనువిందు
- అలరించిన కళాకారుల ఆటపాటలు
- జనంతో కిక్కిరిసిన మైదానాలు
- ఆలయాల్లో జమ్మి చెట్లకు.., ఆయుధ పూజలు
- తొర్రూరులో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



తొర్రూరలో రావణుడి ప్రతిమకు నిప్పంటిస్తున్న మంత్రి దయాకర్‌రావు

- లోపలి పేజీల్లో

## “ జిగేల్.. జిగేల్

### మిన్నంటిన దసరా వేడుకలు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దసరా వేడుకలు అంబరాన్నంటాయి. రామ్‌లీల కార్యక్రమాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పలుచోట్ల రావణాసుర ప్రతిమలను దహనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటపాటలు ఆకట్టుకున్నాయి. తారాజువ్వల వెలుతురులో మైదానాలన్నీ మిరుమిట్లు గొలిపాయి. లక్షలాది మంది ప్రజలు పాల్గొని వేడుకలను తిలకించారు. విజయదశమి వేడుకల్లో భాగంగా ఆలయాలు, వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన జమ్మి చెట్ల వద్ద పూజలు చేశారు. పాలపిట్ట దర్శనం అనంతరం ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చిపుచ్చుకుని..అలయ్‌బలయ్ తీసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో సిబ్బంది ఆయుధ పూజ చేశారు. తొర్రూరులోని శక్తి స్థల్, యతిరాజరావు పార్క్ ఆవరణలో జరిగిన వేడుకల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని రామ్‌లీలాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతీసంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

- నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 24



మరిపెడ: కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

## సీఎం కేసీఆర్‌తో సుస్థిర పాలన

మరిపెడలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ముదిరెడ్డి వీరారెడ్డి, మచ్చర్ల రాములుతోపాటు 300 మంది కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి మరిపెడలో బీఆర్‌ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రంలో సుస్థిర పాలన సాధ్యమన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల కుంటల బలోపేతంతో కేవలం తొమ్మిదేళ్ల కాలంలోనే రాష్ట్రం దేశానికే అన్నంపెట్టే స్థాయికి ఎదిగిందన్నారు. ఓటుకు నోటు దొంగను వెంటబెట్టుకొని తిరుగుతున్న ఢిల్లీ గులాంలు రాష్ట్రానికి అవసరం లేదన్నారు.

- మరిపెడ, అక్టోబర్ 24

- ఢిల్లీ గులాంలు తెలంగాణకు అవసరం లేదు
- బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో ముందంజ
- తొమ్మిదేళ్లలోనే దేశానికి అన్నంపెట్టే స్థాయికి తెలంగాణ
- డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్
- మరిపెడకు చెందిన సుమారు 300 మంది బీఆర్‌ఎస్‌లో చేరిక

2

## పండుగ వేళ విషాదం

### ఈతకు వెళ్లి చెక్‌డ్యామ్ నీటిలో మునిగి ఇద్దరి మృతి

- నడికూడ మండలం నార్లపూర్‌లో ప్రమాదం
- మృతులిద్దరూ అన్నదమ్ములు
- వరికోల్ గ్రామంలో తీవ్ర విషాదం

IV